# చేగుంటను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి రైస్ ఉన్నిసా బేగం

**చేగుంట డిసెంబర్ 11మెదక్ టుడే న్యూస్** చేగుంట గ్రామ ప్రజలకు పెద్దలకు మరియు ప్రజలందరికీ పేరుపేరునా నా యొక్క నమస్కారాలు నేను రైస్ ఉన్నిసా బేగం నేను స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్నాను నాకు బాల్ గుర్తు కేటాయించినారు. సీరియల్ నెంబర్ ఫోర్ లో ఉంటది గ్రామ ప్రజలు అందరూ బాల్ గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని మనవి నేను గెలవగానే మన చేగుంటలో ఉన్న సమస్యలు అతి తొందరలో తీరుస్తాను ముఖ్యమైన సమస్యలు ఏమిటంటే అస్తవ్యస్తంగా ఉన్న ఓపెన్ అండర్ డ్రైనేజీని పునదించడం జరుగుతుంది. చేగుంట గ్రామంలో స్టేడియం నిర్మాణం కేటాయించడం, మైదానం వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేయుటకు కృషి చేస్తాను. చేగుంట హైవే రోడ్డు నుండి రైల్వే స్టేషన్ వరకు బీటీ రోడ్డు వేయిస్తాను. సీఎంఆర్ కాలనీలో గృహాలకు ఇంటి నెంబర్ కేటాయించుటకు, డబుల్ బెడ్ రూమ్ లో నివసిస్తున్న నిరుపేదలకు పట్టాలిచ్చుటకు కృషి చేస్తాను. ప్రతివాడలో సీసీ కెమెరాలు వీధిలైట్లు ఏర్పాటుకు చేయుటకు కృషి చేస్తాను. టాయిలెట్స్. అవసరమున్న చోట మినీ వాటర్ ట్యాంకులు. గ్రామంలో ఇలాంటి ఎన్నో సమస్య లు ఉన్న వాటన్నిటిని ఒక్కొక్కటి ఒక్కటిగా తీరుస్తాను నాపై నమ్మకం ఉంచి నాబల్




గుర్తుకు ఓటు వేసి గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ప్రజలను కోరుకుంటున్నాను.

# చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో విషాదం.





**చేగుంట డిసెంబర్ 11 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకున్న దుర్ఘటనలో ఇద్దరు లో ఒకరు మరణించగా ఒక యువకుడికి తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం ప్రకారం, బక్కన్న గారి అఖిలు అనే యువకుడు, వయసు 18 సంవత్సరాలు, తండ్రి వెంకట్, ముదిరాజు కులానికి చెందిన ఈయన, గ్రామం దగ్గర జరిగిన ప్రమాదంలోచనిపోయారు,. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడ ఉన్న దుర్గ ప్రసాద్ ను గ్రామస్థులు అతన్ని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. . ప్రమాదం ఎలా జరిగింది అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. గ్రామస్థుల సమాచారం ప్రకారం, ఈ ఘటన ఒక్కసారిగా జరిగిపోయిందని, వారు స్పందించేసరికే ఒకరు చనిపోయారు, మరో యువకులు తీవ్రంగా గాయపడి ఉన్నారని తెలిపారు. ఈ సంఘటనతో గ్రామం మొత్తంలో ఆందోళన నెలకొంది. . స్థానిక పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి విచారణ కొనసాగుతోంది.

# నాగారం మున్సిపాలిటీలో జీహెచ్ఎంసి వార్డుల పునర్విభజనపై బీజేపీ తీవ్ర వ్యతిరేకత

**- అసంబద్ధ విభజన ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతున్న బీజేపీ**

**నాగారం ,**

నాగారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కొండబోయిన నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసి వార్డుల పునర్విభజనపై బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ప్రస్తుత విభజన పూర్తిగా అసంబద్ధంగా, అన్యాయంగా ఉందని తీవ్రంగా విమర్శించారు. సుమారు 70,000 ఓట్లున్న డివిజన్‌ను ఒకే కార్పొరేటర్ పర్యటించడం సాధ్యం కాదని, విస్తీర?ం, జనాభా పరంగా కూడా నిర్వహణ క్లిష్టమై పోతుందని తెలిపారు. అందుకే నాగారంను తప్పనిసరిగా రెండు డివిజన్లుగా విభజించాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎంఐఎంకు అనుకూలంగా పునర్విభజన చేస్తోంది అని



ఆరోపించారు. "పాతబస్తీలో ఒక్కో డివిజన్‌ను కేవలం 20,000 ఓట్లతో ఏర్పాటు చేస్తూ, శివారు మున్సిపాలిటీల్లో మాత్రం 50,000 నుండి 80,000 ఓట్లతో డివిజన్‌లు ఏర్పాటు చేయడం ఎక్కడ న్యాయం?" అని ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రస్తుత విభజన పూర్తిగా అన్యాయంగా ఉందని, దీనిని వ్యతిరేకిస్తూ త్వరలోనే బీజేపీ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడుతుందని, ప్రజల్లో చైతన్యం పెంచి ఈ విభజనను అంగీకరించబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు మునిగంటి సురేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం శ్యాంసుందర్ శర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దవరం లక్ష్మి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తరిగొప్పుల బలరాం, మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు రామారం బాలేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు బుధవారం వేణు, నక్క కిషోర్ గౌడ్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శులు మామిడి జంగారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కొత్తపల్లిలో పద్మా జగన్నాథం గెలుపు



**పాపన్నపేట,డిసెంబర్,11, మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా పద్మా జగన్నాథం గురువారం జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందారు. ఈసందర్భం గాఆమె మాట్లాడుతూ,కొత్తపల్లి గ్రామ అభివృద్ధి కీ కృషి చేస్తానన్నారు. గ్రామంలో 10 వార్డులు ఉన్నాయి. గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా భారాస కార్యకర్తల సందడి నెలకొంది.

# కుర్తివాడలో చెట్టుకింది శ్రీధర్ గెలుపు



**పాపన్నపేట,డిసెంబర్,11, మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట మండల పరిధి లోని ర్తివాడ గ్రామ సర్పంచ్‌గా చెట్టుకింది శ్రీధర్ గురువారం జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందారు. ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ,ప్రభుత్వ సహకారంతో కుర్తివాడ గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు ఆయన ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో హస్తం కార్యకర్తల సందడి నెలకొంది.

# మారుతి నగర్‌లో విశ్వకర్మ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరించిన కేశెట్టి ప్రసాద్

**కాప్రా ,**

విశ్వకర్మ ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలను ఉప్పల్ నియోజకవర్గం మారుతి నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ ట్రస్ట్ వారు రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ట్రస్ట్ చైర్మన్ కలకొండ బిక్షపతి చారి అధ్యక్షత వహించారు. తలదాత, ట్రస్ట్ గౌరవ చైర్మన్ మారోజు నరసింహ చారి జన్మదినం సందరరేగా ఆయనకు సభ్యులు సన్మానం చేశారు. ట్రస్ట్ ప్రధాన సలహాదారులు, సభ్యులు వడ్లోజు జ్యోతిర్మయా చారి, ప్రధాన



కార్యదర్శి మహంకాళి నరసింహ చారి, కోశాధికారి అందోజు రామాచారి ల సాక్షిగా ముఖ్య అతిథిని పూర?కుంభంతో ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందరరే ప్రసాద్ మాట్లాడుతూ,"విశ్వకర్మ ట్రస్ట్ కార్యక్రమాలకు నా వంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుంది" అని తెలిపారు. కార్యక్రమంలో పజూరి పావని రెడ్డి, జై జవాన్ కాలనీ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, శ్రీనాథ్, సాహెబ్, మేఘరాజ్, యాదగిరి రెడ్డి, జివిఎస్ఎన్ రావు, ఎండి ఇబ్రహీం సలీం, మత్తు, అల్లాబక్ష్, ఎస్.డి. రావు, ఎస్.ఎం. పీరా ఎలీషా, ఎస్.వి. రెడ్డి, భద్రగామ నర్సింహా తదితరులు పాల్గొన్నారు..

# పాపన్నపేటలో పావని నరేందర్ గౌడ్ గెలుపు



**పాపన్నపేట,డిసెంబర్,11, మెదక్ టుడే న్యూస్:** పాపన్నపేట గ్రామ సర్పంచ్‌గా పావని నరేందర్ గౌడ్ గురువారం జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందారు. ఈసందరరేగా ఆమె మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం, మెదక్ ఎమ్మెల్యే సహకారంతో పాపన్నపేట గ్రామ అభివ ృద్ధికి క ృషి చేస్తానన్నారు. గ్రామ ప్రజలకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో 14 వార్డులు ఉన్నాయి. హస్తం కార్యకర్తల సందడి నెలకొంది.

# ఉప్పల్ స్టేడియంలో మెస్సి మ్యాచ్ ఏర్పాట్లపై డిజిపి సమీక్ష



**ఉప్పల్ ,**

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఈనెల 13న జరగనున్న మెస్సి ఫుట్‌బాల్ మ్యాచ్‌కు సంబంధించి భద్రతా, ఇతర ఏర్పాట్లపై రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి గురువారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. జీహెచ్ఎంసీ, విద్యుత్, వాటర్ వర్క్స్, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు, మ్యాచ్ నిర్వాహకులు సమావేశంలో పాల్గొని తమ శాఖల పనులను వివరించారు.

ప్రేక్షకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిజిపి పేర్కొన్నారు. ప్రపంచ ప్రఖ్యాత క్రీడాకారుడు లియోనల్ మెస్సి పాల్గొనడం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవ్వడం నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు అత్యంత కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. ప్రేక్షకులకు అవసరమైన మార్గదర్శకాలు, ట్రాఫిక్ మళ్లింపుల వివరాలను మెట్రో రైళ్లు, ప్రధాన కూడళ్లలో ఉన్న బోర్డుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

23 ఎకరాల్లో విస్తరించిన ఉప్పల్ స్టేడియం నాలుగు ప్రధాన సెక్టర్లుగా విభజించబడిందని, 39 వేల మందికి సీటింగ్ సామర్థ్యం ఉందని అధికారులు వివరించారు. శాఖలన్నీ సమన్వయంతో పనిచేసి, ఈ ప్రతిష్టాత్మక అంతర్జాతీయ మ్యాచ్‌ను విజయవంతంగా నిర్వహించాలని డిజిపి ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్, ఎస్పీఎఫ్ డిజి స్వాతి లక్రా, సీఐడీ అడిషనల్ డిజిపి చారు సిన్హా, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి విజయకుమార్, ఫైర్ సర్వీసెస్ డిజి విక్రమ్ సింగ్ మాన్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, మల్కాజిగిరి డిసిపి శ్రీధర్, నార్కోటిక్స్ ఎస్పీ పద్మజ, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేన రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్‌లో తీన్మార్ మల్లన్న విజయోత్సవం పార్టీ నేతలు భారీ ఎత్తున హాజరు



**ఉప్పల్,** ఉప్పల్ నియోజకవర్గంలో ఎన్ఆర్‌బీ బెరింగ్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ఎన్నికల్లో టీఆర్పీ కార్మిక విభాగం తరపున పోటీ చేసి విజయం సాధించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న విజయోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అలాగే పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య , పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ ఎలబోయన ఓదేలు యాదవ్ , మేడ్చల్%--%మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ , రాష్ట్ర నాయకులు శ్రీ బొడ్డుపల్లి చంద్రశేఖర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ , నాయకులు మర్తా శ్రీనివాస్, వంశీ , ఎన్. వెంకటయ్య, ఎం. వెంకటేష్, రామ్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# చక్రిపురం ప్రజల్లో సంబరాలు

**- నూతనంగా చక్రిపురం 16వ వార్డుగా ప్రకటించినందుకు హర్షం**



**కాప్రా,** చక్రిపురం వార్డును రెండు భాగాలుగా విభజించి, నూతనంగా మన చక్రిపురం ప్రాంతాన్ని 16వ వార్డుగా ప్రకటించిన సందరరేగా చక్రిపురం ప్రజలందరూ ఆనందంతో సంబరాలు జరుపుకున్నారు. ఈ విభజన నిర?యంతో చక్రిపురం కాలనీ, మారుతి కాలనీ, టీచర్స్ కాలనీ, సోనియా గాంధీ నగర్, మీనాక్షి నగర్, లక్ష్మీ నరసింహ కాలనీ ప్రజలకు స్థానిక సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని వాసులు తెలియజేశారు.

ఈ సందరరేగా స్థానిక ఎమ్మెల్యే , కార్పొరేటర్, మున్సిపల్ కమిషనర్ కి చక్రిపురం పరిధిలోని ప్రజల తరపున హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చక్రిపురం కాలనీ వెలేరే అసోసియేషన్ ప్రకటించింది.

